## జంట బాంబు పేలుళ్ల కేసులో

# హైకోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు

హైదరాబాద్, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ళ కేసులో తెలంగాణ హైకోర్టు మంగళవారం తీర్పు వెలువరించనుంది. ఈ నేపథ్యంలో ఈ కేసులో హైకోర్టు తీర్పుపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. 2013లో అంటే.. నాటి యూపీఏ హయాంలో ఈ బాంబు పేలుళ్ళు సంభవించాయి. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా.. మరో 130 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ బాంబు పేలుళ్ల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఫాస్ట్ ట్రాక్ కోర్టు.. 2016లో యాసిన్ భత్కల్‌తో సహా ఐదుగురికి ఉరి శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఈ కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ముద్దాయిలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలో ఉన్న సంగతి తెలిసిందే.


2013 ఫిబ్రవరి 21వ తేదీన హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్ నగర్‌లో పేలుళ్ళు సంభవించాయి. ఈ దాడిలో 18 మంది మరణించారు. 130 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కేసును %చీIూ% (జాతీయ దర్యాప్తు సంస్థ)దర్యాప్తు జరిపింది. ఈ కేసు విచారణలో భాగంగా 157 మంది సాక్ష్యాలను రికార్డ్ చేసింది. ఈ దర్యాప్తులో ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడని తేలింది.

ఇక నిందితులలో అసదుల్లా అఖ్తర్, వకాస్, తెహసీన్ అఖ్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్ నిందితులుగా ఉన్నారు. మూడేళ్లపాటు జరిపిన విచారణ అనంతరం.. నిందితులకు మరణశిక్ష విధించింది. ఈ కేసుతో పాటు పలు ఉగ్రదాడుల్లో కీలకంగా వ్యవహరించిన యాసిన్ భత్కల్‌ను 2013లో బీహార్- నేపాల్ బోర్డర్‌లో అరెస్ట్ చేశారు. ఢిల్లీ (2008), దిల్‌సుఖ్ నగర్ పేలుళ్ల కేసుతో పాటు ఇతర కేసుల్లో అతడు దోషిగా తేలాడు. దీంతో అతడు తీహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో దోషులు వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. అంతేకాదు.. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం.. దోషులందరికీ ఉరిశిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. కాగా.. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల కేసుపై ఎన్ఐఏ సుదీర్ఘంగా విచారణ జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు నిందితులు. సుమారు 45 రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. నేడు తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్ర ఉందని.. దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది.

**ఉరిశిక్ష పడింది వీరికే..**

ఈ కేసులో ఏ2 అసదుల్లా అక్తర్ ( యూపీ), ఏ3జియ ఉర్ రహమాన్ ( పాకిస్తాన్), ఏ4 మహమ్మద్ తహసీన్ అక్తర్ హసన్ ( బీహార్ ), ఏ5 మహమ్మద్ యాసిన్ భత్కల్, ఏ6 అజాజ్ షేక్ సమర్ అర్మాన్ (మహారాష్ట్ర) ఉన్నారు. అయితే ప్రధాన దోషి అయిన రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. అంతేకాకుండా బాంబు పేలుళ్లలో కీలకంగా వ్యవహరించిన ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాది సయ్యద్ ముక్బుల్ అనారోగ్యంతో గత ఏడాది జులైలో గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు.

కాగా.. దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్లలో 17 మంది మృతి చెందగా.. 130 పైగా గాయాలు అయ్యాయి. దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టాండ్‌లో మొదటి బాంబ్ పేలగా.. 100 మీటర్ల దూరంలో ఏ1 మిర్చి సెంటర్ వద్ద రెండో బాంబ్ బ్లాస్ట్ అయ్యింది. సైకిల్‌పై టిఫిన్



బాక్స్‌లో బాంబ్ పెట్టి పేల్చారు ఉగ్రవాదులు. సాయంత్రం 6:58:38 గంటలకు మొదటి పేలుడు, ఆరు సెకన్ల వ్యవధిలో ఇంప్రూవైజ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్‌తో 6:58:44 గంటలకు రెండో పేలుడు సంభవించింది. ఈ పేలుళ్లలో అనేక మంది బాధితులుగా మిగిలారు. వారంతా టెర్రరిస్ట్ బాంబ్ బ్లాస్ట్ విక్టిమ్స్ అసోసియేషన్ పేరుతో బాధితుల సంఘం ఏర్పాటైంది. ప్రతి ఏటా కోణార్క్ థియేటర్ వద్ద బాధిత కుటుంబాలు నివాళులు అర్పిస్తున్నారు. ఈ కేసులో దోషులకు ఉరిశిక్ష ఖరారు అవడంతో బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

**దోషుల తరఫున వాదించింది ఎవరంటే**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఎన్ఐఏ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది.

అయితే నిందితుల్లో ఒకరైన ఏ6 అజాజ్ షేక్ సమర్ అర్మాన్ తరఫున న్యాయవాది మహమ్మద్ షుజావుల్లా ఖాన్ ఈ కేసును హైకోర్టులో వాదించారు. ఈ కేసులో వీరి ప్రమేయం లేదన్నారు. వీరికి ఏం తెలియదన్నారు. హైకోర్టు తీర్పుపై తాము మరికొద్ది నెలల్లో సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని నిందితుల తరఫు న్యాయవాది మహమ్మద్ షుజావుల్లా ఖాన్ స్పష్టం చేశారు.

మరోవైపు ఈ బాంబు పేలుళ్ల కారణంగా 18 మంది మరణించగా.. 131 మంది గాయపడ్డారు. వారిలో పలువురు నేటికి నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో దోషులుగా తేలిన వారి తరఫున వాదించి న్యాయవాదిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో నిందితులకు ఉరి శిక్ష పడిన అనంతరం కోర్టు బయట.. న్యాయవాది మహమ్మద్ షుజావుల్లా ఖాన్ మీడియాతో మాట్లాడుతోన్న వీడియో వైరల్ అయింది. అతడిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. అతడిపై కామెంట్ల రూపంలో తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

2013,ఫిబ్రవరి 21వ తేదీన దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్ స్టాప్, మిర్చిపాయింట్ వద్ద జంట బాంబు పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందారు. మరో 131 మంది గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉన్నాడు. మిగిలిన ఐదుగురు నిందితులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబరు 13న తీర్పును వెలువరించింది. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారుఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు.

అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతో పాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం దాదాపు 45 రోజులు సుదీర్ఘ విచారణ జరిపింది. అనంతరం ఈ కేసులో తీర్పును వాయిదా వేసింది. అయితే ఎన్ఐఏ కోర్టు తీర్పును ఈ ధర్మాసనం సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.




# నవభూమి

## తెలంగాణ

### అనుబంధం

09 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# బీజేపీతో రేవంత్ వియ్యం

- బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క సీఎం రేవంత్‌రెడ్డి
- కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 08, (నవభూమి ప్రతినిధి) : సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుండే బీజేపీ నాయకత్వమని ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. మంగళవారం) బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు.

**రేవంత్‌పై చర్యలేవీ**

రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

**కేంద్రం భూముల అమ్మకం ఆపలేదా**

రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

**ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఎలా**

నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు.



**నీటి సమస్యల పరిష్కారంలో విఫలం**

తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

**1200 ఎకరాల్లో వరంగల్ సభ**

1200ఎకరాల్లో వరంగల్ బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఉంటుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ 25వ ఏడాదిలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. ఈ ఏడాది మొత్తం బీఆర్ఎస్ నేతలకు సంబురాలే అని చెప్పారు. వరంగల్ సభ పర్మిషన్ కోసం వరంగల్ ఏసీపీని అడిగామని... తెలంగాణ డీజీపీతో నిన్న మాట్లాడానని తెలిపారు. మూడు వేల బస్సుల కోసం ఆర్టీసీని అడిగామని చెప్పారు. ఆదివారం సభ కాబట్టి ఎవరికి ఏలాంటి ఇబ్బంది ఉండదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

**కేసీఆర్ దిశానిర్దేశం**

అన్ని జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చర్చించారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. ఒక్కొక్క నియోజకవర్గంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి దిశానిర్దేశం చేశారని అన్నారు. తమ పార్టీ చరిత్రలో వరంగల్‌ది అతి పెద్ద సమావేశం అవుతుందని తెలిపారు. మే నెలలో డిజిటల్ మెంబెర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. 2025 అక్టోబర్‌లో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని అన్నారు. మే నెల నుంచి అక్టోబర్ వరకు పార్టీ మెంబెర్ షిప్, కమిటీలపై దృష్టి పెడతామని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జూన్ జూలైలో లోకల్ బాడీ ఎన్నికలు ఉండవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు


ఆజాం ఆగడాలకు అంతే 2

## ప్రతి పేదోడు సన్న బియ్యంతో కడుపునిండా తినాలి..ప్రభుత్వ లక్ష్యం



**చేగుంట ఏప్రిల్ 9 నవభూమి–** చేగుంట మండలం లిబోనాల కొండాపూర్‌లి గ్రామంలో లిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్‌లి వారు మాట్లాడుతూ ప్రతి పేద వాళ్ళ సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తో అన్నం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిదని వారు చెప్పడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బ్యాగారి రమేష్ రంగమ్మ గారి గోపాల్ రెడ్డి మాజీ ఉప్పసర్పంచ్ రమేష్ గుప్త, శ్రీకాంత్ రెడ్డి ,డీలర్లు యాదవరెడ్డి,సంతోష్ కార్యకర్తలు గొర్రమెల్ల శ్రీనివాస్, నర్సింలు, ప్రభాకర్,బాలరాజు,శేఖర్,మంగలి చంద్రం, శ్రీనివాస్ రెడ్డి మహిళలు లబ్ధిదారులకు పాల్గొన్నారు

## పిల్లలు పుట్టగానే సంతోషం కంటే, ప్రయోజకులు అయినప్పుడే తల్లిదండ్రులకు ఎంతో సంతోషం : సంఘ సేవకులు అయిత పరంజ్యోతి



**చేగుంట 08/04/2 నవభూమి–** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సుధాకర్ రెడ్డి గారి కూతురు నిఖితారెడ్డి గ్రూప్ 1 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు, మల్టీజోన్ రెండో ర్యాంకు సాధించిన సందర్భంగా చేగుంట పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయిత పరంజ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలు పుట్టగానే సంతోషం కంటే, వారు ప్రయోజకులు అయినప్పుడే సంతోషం ఎక్కువగా ఉంటుందని, ఒక మారుమూల గ్రామంలో పుట్టి రాష్ట్రస్థాయిలో ఎనిమిదో ర్యాంకు సాధించడం చాలా సంతోషమని, త్వరలో డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సమాజానికి సేవ చేయాలని, దేశంలోనే మంచి డిప్యూటీ కలెక్టర్ గా గుర్తింపు పొందాలని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ, రాజేశ్వర్ సుధాకర్ రెడ్డి, రాధా ,రమ, చల్లా లక్ష్మణ్,సురేందర్, శారద, వెంకటేష్, భవాని రేఖ శ్రీవాణి, సరస్వతి, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నంబర్ 21ను రద్దు చేయాలి

### కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన

**ఖమ్మం, నవభూమి, ఏప్రిల్ 8 :** విశ్వవిద్యాలయాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను క్రమబద్ధీకరించకుండా నేరుగా అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 21ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ, వ్యాయామ కళాశాలల కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకులు మంగళవారం తరగతులు బహిష్కరించి నిరసన తెలిపారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సమిధన్

### కార్యక్రమానికి వివిధ మండలాల నాయకుల నియామకం







**చేగుంట ఏప్రిల్ 9 నవభూమి–** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు.. జై ..భీమ్ జై.. సంవిధాన్ కార్యక్రమానికి చేగుంట మండలం నుండి ముగ్గురి కాంగ్రెస్ నాయకులకు చోటు దక్కింది నార్సింగ్ మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజా గౌడ్ , దౌల్తాబాద్ మండల కోఆర్డినేటర్ గా కాశ బోయిన భాస్కర్ ను దుబ్బాక మండల కేంద్రం కోఆర్డినేటర్ గా తాడెం వెంగళరావు ల ను నియమించిన రు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమమును త్వరలో తలపెట్టే కార్యక్రమాని మండలల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తున్న కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుండి నడిపిస్తామన్నారు. బిజెపి కొంతమంది పెట్టుబడుదారుల కోసం ప్రభుత్వ సంస్థలను పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజావసరాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టిన ఆస్తులను అంబానీ ఆదానీల వశం చేయడానికి చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమం చరిత్రను చేరిపి వేసే విధంగా అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కేందుకు కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. అట్టి ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటామని తెలిపారు. దీనికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని దానికి అందరూ సహకరించాలని కోరారు.

## ఆజాం ఆగడాలకు అంతే లేదు

- పోలీసుల ముందే దాడులు జరిగిన పట్టించుకోని పోలీసులు
- మాపై దాడులు జరగకుండా చూడాలి
- ఎస్పీ కార్యాలయంలో కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్, బాధితుల ఆవేదన



**వికారాబాద్ ఏప్రిల్ 8 (నవభూమి) ప్రతినిధి–** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామానికి చెందిన ఆజాం ఆగడాలకు అంతే లేదని కరీంపూర్ తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్, బాధితుడు మైసయ్య తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం కరీంపూర్ గ్రామానికి చెందిన ప్రజలు ఎస్పీ కార్యాలయానికి చేరుకొని తమకు న్యాయం చేయాలని ఎస్పీ కార్యాలయం లో బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీసుల ముందే మాపై దాడులు చేస్తున్నారని, పోలీసులు రౌడీయిజం చేసేవారికి సహకరిస్తున్నారని అన్నారు. పోలీసుల ముందే మాపై దాడి చేసిన పట్టించుకున్న పాపాన పోలీసులు పోలేరని ఆవేదనను వ్యక్తం చేశారు. ఆజాం మద్యం సేవించి అనరాని మాటలను అంటున్నాడని, పురుషులు ఇంట్లో లేని సమయంలో మా ఆడపడుచులను కొట్టాడని అన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి మాకు తగిన న్యాయం చేయాలని కరీంపూర్ గ్రామానికి చెందిన బాధితులు అన్నారు. అనంతరం వికారాబాద్ డిఎస్పి బాధితులతో మాట్లాడి, తప్పకుండా మీకు న్యాయం చేస్తానని, నిందితులు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని నచ్చజెప్పడంతో వారు అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో కరీంపూర్ గ్రామానికి చెందిన బాధితులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన

### అధ్యక్షుడిగా గడ్డల రాముడు, ప్రధాన కార్యదర్శిగా దయ్యపు రాజు

- ఏప్రిల్ మాసంలో మహనీయుల ఉత్సవాలు విజయవంతం చేద్దాం
- నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పిలుపు



**వీపనగండ్ల, ఏప్రిల్ 9 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం కార్యాలయంలో ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల మాసంలో నిర్వహించే ఉత్సవాల కమిటీ ఏర్పాటు జరిగింది,అంబేద్కర్ యువజన సంఘం 25 మందితో కమిటీ ఏర్పాటు చేయగా, అధ్యక్షుడిగా గడ్డల రాముడు, ఉపాధ్యక్షుడిగా పాము.నాగులు, ప్రధాన కార్యదర్శిగా దయ్యపురాజు, సహాయ కార్యదర్శిగా మీసాల రాజశేఖర్, కోశాధికారిగా మీసాల. గంగులి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు మాట్లాడుతూ,,, గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం భవనంలో నిర్వహించే సమావేశానికి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగస్తులు, గ్రామ పెద్దలు, యువతి, యువకులు సమావేశంలో పాల్గొని మహనీయుల ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఏప్రిల్ నెలలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాల సంబరాలను అందరం కలిసి ప్రణాళిక ప్రకారం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి కృష్ణయ్య, డి రాధాకృష్ణ, మీసాల రామన్న, దయ్యపు మురళి, బాలీశ్వరయ్య, మీసాల శీను, మీసాల కృష్ణ, దయ్యపు వెంకటేష్, పాము రాము, మీసాల నాగరాజు, మీసాల సహదేవుడు, గడ్డల రాముడు, తప్పేట స్వాములు, అశోక్, దయ్యపు వర్మ నరేందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ 60 ఉచిత శిక్షణకు ఎంపికైన వీపనగండ్ల విద్యార్థి మనోజ్



**వీపనగండ్ల, ఏప్రిల్ 9 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి మనోజ్ అభయ పౌండేషన్ సంస్థ ద్వారా పాలిటెక్నిక్, టి ఆర్ జె సి విద్య కోసం ఉచితంగా ఇస్తున్న శిక్షణ పోటీ పరీక్షలో పి మనోజ్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఈ పోటీ పరీక్షలో 300 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 60 మంది విద్యార్థులను ఎంపిక చేయడం అందులో మా పాఠశాల విద్యార్థి ఉచిత శిక్షణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిట్టెమ్మ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థి మనోజ్ ను అభినందించారు.

# మాభూమి రథయాత్రను విజయవంతం చేయండి



**రామకృష్ణాపూర్-నవభూమి-** మాభూమి రథయాత్రను విజయవంతం చేయాలని మంగళవారం స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో కరపత్రాలను జేఏసీ,బిసి,ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు నందిపాటి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ లు రాజ్యాధికారం సాధించడానికి పూలే అంబేద్కర్ వారసుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల రథయాత్రను చెయబోతున్నారని తెలిపారు. ఈ రథ యాత్ర ఈ నెల 14న ఆదిలాబాద్ లో ప్రారంభించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ జేఏసీ అధ్యక్షులు మాదాసు రాజు,బీసీ నాయకులు రమేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లానాయకులు జంగ పెల్లి రామస్వామి, నాయకులు కనకరాజు,డప్పు కళాకారుడు ఆసం లింగయ్య,భవన నిర్మాణ సంఘం కార్యదర్శి అల్లి నరసయ్య పాల్గొన్నారు

# కోల్ వర్కర్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శిగా అల్లిరాజేందర్



**రామకృష్ణాపూర్-నవభూమి-** గత మార్చి 28,29,30వ తేదీలో జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభల్లో సిఐటియు మందమర్రి బ్రాంచ్ కార్యదర్శిగా కొనసాగుతున్న అల్లి రాజేందర్ కోల్ వర్కర్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా మంగళవారం అల్లి రాజేందర్ ను మందమర్రి జిఎం కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అల్లి రాజేందర్ మాట్లాడుతూ భవిష్యత్తులో సింగరేణి సమస్యలను కోల్ ఇండియా స్థాయిలో తీసుకువెళ్లడానికి మరో అవకాశం దొరికిందని అన్నారు.ఐక్య పోరాటాలు భవిష్యత్తులో ఉంటాయని అందరూ కలిసి యూనియన్లకు అతీతంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పారా ఒలింపిక్ స్వర్ణ పతక విజేత దీప్తి జీవాంజికి ఘన సన్మానం







**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 8, నవభూమి ప్రతినిధి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ పారా ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం విజేత, అర్జున అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ దీప్తి జీవాంజిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన దీప్తి జీవాంజి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, అథ్లెటిక్స్‌లో పాఠశాల స్థాయిలోనే ప్రతిభ కనబరిచి, కోచ్ నాగపురి రమేష్ శిక్షణలో రాటుదేలుతూ జపాన్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు స్వర్ణ పతకం సాధించిందని తెలిపారు. క్రీడా రంగంలో చూపిన అసాధారణ ప్రతిభకు భారత ప్రభుత్వం అర్జున అవార్డు ప్రదానం చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి గౌరవనీయమైన క్రీడాకారిణిని సన్మానించడం, అదీ మహబూబాబాద్ పట్టణంలో జరగడం కాళోజి వాకర్స్ అసోసియేషన్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, గూడూరు నాగేశ్వరరావు, దేవుడి మధుసూదన్ రెడ్డి, కుంజా రాంబాబు, మేడ వెంకటేశ్వర్లు, తోలెం వెంకటేశ్వర్లు, గోనే శ్యామ్ రావు, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, వాసం నాగేశ్వరరావు, వేముల రవీందర్, సంద వెంకన్న, తోడేటి వెంకన్న, రాచకొండ ఉపేందర్, బూర్ల ప్రభాకర్, దేవ్ సింగ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# జెటిఓ జూనియర్ టెక్నికల్ ఉద్యోగాన్ని సంపాదించిన మదుగని నరేష్ యాదవ్‌కు యాదవ సంఘం సభ్యులు ఘన సన్మానం



**వీపనగండ్ల ఏప్రిల్ 9 నవభూమి-** ఇటీవల వెలువడించిన ఫలితాల్లో మండల కేంద్రం చెందిన యువకునికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం యూత్ అధ్యక్షులు మదుగని శివ యాదవ్ అదేవిధంగా సంఘం పెద్దలు యువకులు మాట్లాడుతూ,,, వీపనగండ్ల మండల కేంద్రానికి చెందినటువంటి మదుగని రాముడు పెంటమ్మ కుమారుడు మదగని నరేష్ యాదవ్ ఇటీవల వెలువడినటువంటి టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ ఫలితాలలో జె టి ఓ జూనియర్ టెక్నికల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాన్ని సాధించిన, యువకుడిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. నరేష్ ఉద్యోగం సాధించినందుకు వారి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవడమే కాకుండా యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు క్యాతం కురుమయ్య యాదవ్, ఎత్తం కృష్ణయ్య యాదవ్, బత్తుల యాదయ్య యాదవ్, ముంత మల్లన్న యాదవ్, ముంత కృష్ణయ్య యాదవ్,మధుగని వెంకటయ్య యాదవ్, మధుగని వీరబాబు యాదవ్,మధుగని బాలరాజు యాదవ్, బత్తుల గంగుల యాదవ్,ఎం ఆర్ కె, ముంత శివ యాదవ్, ఇంకా సంఘ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో పూర్వ విద్యార్థుల సమావేశ పోస్టర్ విడుదల

**హన్మకొండ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:**హన్మకొండ లోని సుబేదారి యూనివర్సిటీ మహిళా కళాశాలలో 17 ఏప్రిల్ 2025న పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. సన్నాహాల్లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం అధికారిక పూర్వ విద్యార్థుల పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలను 2012 -2013 విద్య సంవత్సరంలో ప్రారంభిచారు. ఇప్పటి వరకు 10 సంవత్సరాల కాలంలో 3000 మంది విద్యార్థినీలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోవడం జరిగినది. సుమారుగా 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. మధుశ్రీ, అధ్యాపకులు డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, డా. కె. కవిత, డా. ఎ. రవీందర్, అన్నపూర్ణ విద్యార్థులు సమ్రీన్ (పొలిటికల్ సైన్స్) సౌమిత (ఎంసిఏ) సాహితీ (ఎంసిఏ) పాల్గొన్నారు. రాబోయే సమావేశం పూర్వ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం, వారి విజయాలను జరుపుకోవడం, వారి అల్మా మేటర్‌తో బంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.



# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 8 :** ఆర్ఎస్ఎస్, బిజెపిల మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు గంటా శ్రీను, అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. దేశంలో కార్మిక వర్గానికి భద్రత కరువైందన్నారు. భద్రత కోసం,మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే నల్ల చట్టాలతో అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.